


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

8 పేజీలు

ఆదివారం 29, సెప్టెంబరు 2024






# 1న తిరుమల ఆలయంలో బ్రహ్మోత్సవ కోయిల్ ఆళ్వార్ తిరుమంజన

**శ్రీవారి ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన, విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు**

**విఐపి బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలు సెప్టెంబర్ 30న ఆమోదించబడవు**



తిరుమల, 28 సెప్టెంబర్ 2024: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12 వరకు జరగనున్న దృష్ట్యా, అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబడుతుంది. ఆ రోజు అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.తమిళంలో, కోయిల్ అంటే 'పవిత్ర పుణ్యక్షేత్రం', ఆళ్వార్ అంటే "భక్తుడు", తిరు అంటే "శ్రేష్ఠ%శ్రీ%", మంజనం అంటే "స్నానం". కోయిల్ అల్వార్ తిరుమంజనం అంటే గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని భక్తులు శుద్ధి చేసే కార్యక్రమం.

ఈ సమయంలో అన్ని దేవతా మూర్తులను మరియు ఇతర వస్తువులను గర్భగుడి నుండి బయటికి తెచ్చి, కర్పూరం, గంధం, కుంకుమ, పసుపు, కిచ్చిలి గడ్డ మొదలైన వాటితో కూడిన "పరిమళం" అనే సుగంధ మిశ్రమంతో శుభ్రం చేస్తారు. శ్రీవారి ప్రధాన మూర్తికి కూడా ఒక తెల్లని వస్త్రాన్ని కప్పి ఉంచుతారు.

ఈ మొత్తం కార్యాచరణ ఉదయం 6 నుండి 10 గంటల వరకు ఒక మహా యజ్ఞం లా జరుగుతుంది. తర్వాత ప్రధాన దేవతపై ఉన్న వస్త్రాన్ని తొలగించి, లోపల దేవతలు, దీపం మరియు ఇతర పూజ వస్తువులను మరల లోనికి తీసుకొస్తారు . అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పిస్తారు.

ఈ యావత్ కార్యక్రమం ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించబడుతుంది.

సంవత్సరానికి నాలుగు సార్లు ఈ వైదిక కార్యక్రమం నిర్వహిస్తారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి మరియు వార్షిక బ్రహ్మోత్సవాలు ముందు వచ్చే మంగళవారం నాడు ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ .

**వి ఐ పి బ్రేక్ దర్శనం రద్దు**

టీటీడీ అక్టోబర్ 1న విఐపి బ్రేక్ దర్శనాన్ని (ప్రోటోకాల్ విఐపిలు మినహా) రద్దు చేసింది. కనుక సెప్టెంబర్ 30న ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. భక్తులు దీనిని గమనించి టీటీడీ కి సహకరించవలసిందిగా మనవి.




## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

తిరుచానూరు,28సెప్టెంబర్,మనం న్యూస్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ కు టీటీడీ ఈవో శ్యామలరావు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు బాబు స్వామి,మణికంఠ స్వామి,శ్రీనివాస ఆచార్యులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం చీఫ్ జస్టిస్ దంపతులకు వేద పండితులు వేదశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు....

## తుడా టవర్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య




తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డు లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. శనివారం ఉదయం నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులతో తుడా టవర్స్ లో కల్పిస్తున్న వసతులు, ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. రెండు అంతస్థుల్లో వాణిజ్య సముదాయాలకు, మూడు అంతస్థులు ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా నిర్మిస్తున్నా వివరాలు ప్రజలందరికి తెలిసేలా చూడాలని అన్నారు. వీలైనంత త్వరగా పనులు చేస్తే విక్రయానికి వేలం నిర్వహించెందుకు వీలుంటుందని అన్నారు. ప్లాన్, ఎలివెషన్ తదితర అంశాలను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులను అధికారులకు, కెపిసి సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఉపాధ్యక్షుల వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్రయ్య, డి.ఈ.భాషా, ఏ.ఈ.షణ్ముగం, కె.పి.సి సంస్థ ఈ.డి.సుశీల్ కుమార్, తదితరులు ఉన్నారు.




## తిరుపతి రైల్వే స్టేషన్‌కు బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ అవార్డు

తిరుపతి,సెప్టెంబర్ 27,మనం న్యూస్: : తిరుపతి రైల్వే స్టేషన్ బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ అవార్డు సొంతం చేసుకుంది. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో వార్షిక టూరిజం ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ కు రైల్వే స్టేషన్ బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ అవార్డును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఆంధ్ర ప్రదేశ్, యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం శాఖ కార్యదర్శి వినయ్ చంద్, పర్యాటకశాఖ ఎండీ అభిషిక్త్ కిషోర్, పర్యాటకశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అరుదైన ఘనత దక్కించుకున్నారు. ప్రతిష్టాత్మకమైన పార్లమెంట్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఆయన నియమితులయ్యారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు ఛైర్మన్లు, సభ్యులను నియమిస్తూ ఈ మేరకు గురువారం బులెటిన్ విడుదల అయింది. పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభ నుంచి సభ్యులను ఇందుకు ఎంపిక చేశారు. అందులో భాగంగా టీడీపీ తరఫున ఎంపీగా ఘన విజయం సాధించి నెల్లూరు లోక్‌సభకు ప్రాతినిథ్యం వహిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని కమిటీ ఆన్ ఫైనాన్స్ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఎంపీ భర్తుహరి మహతబ్ వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో రాజ్యసభ నుంచి 10 మంది, లోక్‌సభ నుంచి 21 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా శిఫార్సు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాగుంట



నెల్లూరు, మనం న్యూస్ : గృహ , పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ని లోక్ సభ స్పీకర్ నియమించారు.తనను ఈ కమిటీ చైర్మన్ గా నియమించుటలో శిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, సహకరించిన, రాష్ట్ర విద్యాశాఖ మంత్రినారా లోకేష్ కి మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం కృత్జ్ఞతలు తెలియజేశారు.ఈ నియామకంలో నాకు తోడ్పాటు అందించిన నా సహచర పార్లమెంటు సభ్యులకు, ప్రకాశం జిల్లా మంత్రులకు, శాసన సభ్యులకు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీలకు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ తిరుమల లడ్డూను కల్తీ చేసి అపచారానికి వడికట్టారు

**డబ్బు కోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు జగన్ మోహన్ రెడ్డి**

**తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఈరోజు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నారు**

**భక్తుల మనోభావాలను, విశ్వాసాలను దెబ్బతీసిన వ్యక్తి జగన్ రెడ్డి**

**100 రోజుల్లోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది**

**కావలి టీడీపీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతల విమర్శలు**



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 29: మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తిరుమల, తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసి గత ప్రభుత్వం అపచారానికి వడికట్టిందని కావలి పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఆరోపించారు. శనివారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు. డబ్బు కోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఎవరు అడ్డు వచ్చినా చూడదని తల్లి, తండ్రి, దేవుడు అని చూడకుండా డబ్బు సంపాదించడమే జగన్ లక్ష్యమని మండిపడ్డారు. తిరుమలలో జరిగినది ఘోర తప్పిదమని, నాణ్యతలేని ఆహారంతో అన్నదానం జరుగుతున్నదని మండిపడ్డారు. నెయ్యి కల్తీ జరిగినది బయట పెడితే హిందువులను ఇబ్బంది పెట్టడం ఎలా అవుతుందని, తప్పు కప్పి పెట్టమనటం ఎంతవరకు సమంజసం అన్నారు. ఏడుకొండలను రెండు కొండలు చేస్తా అన్న వ్యక్తి ఎక్కడున్నారో తెలుసని, ఈ అపచారం చేసిన వారిని కూడా స్వామి తప్పక శిక్షిస్తారని అన్నారు. లడ్డులో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు ఈరోజు గుడులు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పూర్తి ఆధారాలతో కల్తీ జరిగింది అని మాట్లాడటం జరిగిందన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన లడ్డు కల్తీని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి వారి మత విశ్వాసాలను గౌరవించాలని, అలాగే జగన్ మోహన్ రెడ్డి కూడా డిక్లరేషన్ పై సంతకం చేసి తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోకూడదని జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, ఇచ్చారని జగన్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదం అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ఎన్నో దేవాలయాల్లో అపచారాలు జరిగాయని, ఏనాడు సంప్రోక్షణ జరపలేదని అన్నారు. ఈరోజు గుడుల చుట్టూ వైసిపి నాయకులు తిరగటం విడ్డూరంగా ఉందన్నారు.. ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామికి, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామికి తేడా తెలియకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వంద రోజుల్లోనే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా అందించడం, అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపటం, ప్రజల ఆస్తులను భక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీని ప్రకటించడం వంటి వాటితో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాలను స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, 10 రోజుల పాటు వాళ్లకు అందుబాటులో ఉంటూ, ప్రతినిత్యం వారిని సంరక్షిస్తూ వారికి సహాయం చేస్తూ గడిపారని అన్నారు. హిందూ ధర్మం గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని, చేసిన తప్పును ఒప్పుకొని క్షమాపణ కోరాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, అర్షియా బేగం, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, కోట వెంకట్, కావేటి చిన్నకోటయ్య, రఫీ అహ్మద్, ఏటూరి శివ కుమార్, టిఎన్ టియుసి శాంతి కుమార్, టిఎన్ఎస్ఎఫ్ శివ, కమ్మిశెట్టి రమణయ్య, వల్లేరి వెంకట కిరణ్, అక్కిల గుంట సూర్య ప్రకాష్, దేవరాల సురేష్, జనసేన నాయకులు మన్నేపల్లి రిషికేష్, తదితరులు పాల్గొన్నారు.

## మలుపును కమ్మేసిన మరుగు... ప్రమాదాల బారిన వాహనదారులు.




**పట్టించుకోని రహదారుల భవనముల శాఖ అధికారులు.**

నాయుడుపేట, సెప్టెంబర్ 27, మనంన్యూస్: నిత్యం వివిధ రకాల వాహనాలతో ప్రయాణాలు కొనసాగే రహదారిలో ఓ మలుపు వద్ద చెట్లు కమ్మేసి మరుగు ఎక్కువగా ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్న సంఘటన తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం వేముగుంటపాలెం గ్రామం వద్ద చోటు చేసుకుంటుంది. కోట నుంచి నాయుడుపేటకు వెళ్ళే మార్గంలో వేముగుంటపాలెం గ్రామం వద్ద ప్రమాదకరమైన మలుపు ఉంది. ఈ మలుపు వేముగుంటపాలెం హరిజనవాడ వద్ద నుంచి కాలవగట్టు వరకు ప్రమాద భరితంగా ఉంది. ఈ మలుపుకు ఇరువైపుల వివిధ రకాల పిచ్చి మొక్కలు చుట్టూ కమ్మేయడంతో ఎదురు వచ్చే వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బస్సులు ఎదురెదురుగా ఏ వాహనం వస్తుందో గుర్తించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మలుపు వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగి ఉన్నాయి. నిత్యం వివిధ రకాల వాహనాల రాకపోకలతో ఈ మలుపు వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బిక్కు బిక్కు మంటూ ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. రహదారుల భవనముల శాఖ అధికారులు మలుపు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కల తొలగింపులో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. ఇకనైనా రహదారుల భవనముల శాఖ అధికారులు స్పందించి వేముగుంటపాలెం గ్రామం వద్ద ఉన్న ప్రమాదకరమైన మలుపులో పిచ్చి మొక్కలను తొలగించి వాహనదారులను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి ఎన్ని ప్రభుత్వాలు మారాలి...??

**ఇలా మోసం చేస్తూనే వుంటారా..??**

**అండగా నిలబడే వారికే మద్దతు ఇద్దాం..**

**వాల్మీకుల ఎదుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు ఇవ్వాలి..**

**వాల్మీకి మహాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికిష్ణ డిమాండ్...**





మదనపల్లి. సెప్టెంబర్ 28మనం న్యూస్ : ఐదేళ్ళకు ఒక సారి ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చోటు కల్పించడంలో మాత్రం ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వాల్మీకి మహాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరిక్రిష్ణ విమర్శించారు. స్దానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వాల్మీకి మహాసేన నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ యావత్ భారతదేశంలో వాల్మీకులను ఎస్టీ, ఎస్సీ లుగా గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో రాజకీయ లబ్ది కోసం పాలకులు వాల్మీకులను విభజించి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని పోరాటాలు చేసిన పాలకులు స్పందించడం లేదన్నారు. గతంలో సత్యపాల్ కమిటీ ద్వారా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామికి కట్టుబడి ఎలాంటి నిబంధనలు లేకుండా ఎస్టీ జాబితాలో చోటు కల్పించాలని కోరారు. ఇకపై ఎవరైతే వాల్మీకులకు అండగా నిలుస్తారో వారికే సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. వాల్మీకులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవులు ఇవ్వడం తోపాటు నామినేటెడ్ పదవులలో వాల్మీకులకు అధిక బాగం కేటాయించాలని కోరారు. అభివృద్ధికి దూరంగా ఉన్న వాల్మీకుల సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. వృత్తి పరంగా ఎలాంటి ఆధారం లేక తీవ్ర ఇబ్బందులలో వున్న వాల్మీకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుదర్శన్ బాబు, వాల్మీకి నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, వేణుగోపాల్, రామాచార్యులపల్లి విజయ్, చిప్పిలి చంద్రయాప్ప, జిల్లా నాయకులు మిద్దింటి రవి, రాగిమాకులపల్లి శీన పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్న పవిత్రను కాపాడండి

**వైఎస్ఆర్సిపిమండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి**



(వెదురు కుప్పం: మనం న్యూస్ సెప్టెంబర్ 28): వెదురు కుప్పం మండలం కేంద్రంలో భారత మిట్ట ద్రౌపతి అమ్మవారి ఆలయంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ప్రజలు నిర్వహించారు. కలియుగ వైకుంఠ దేవుడు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడాలని మండల అధ్యక్షులు పద్మనాభరెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్ర అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి కృపా లక్ష్మి ఆదేశాల మేరకు ఈ సందర్భంగా ఎంపీపీ నాగరాణి మాట్లాడుతూ తిరుమల తిరుపతి పవిత్రతను స్వామివారి లడ్డు అపవిత్రతను జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నది. తప్పు ఎవరు చేసినా వెంకన్న దేవుడే చిచ్చా వేస్తాడని ఆమె తెలిపారు. జడ్పిటిసి సుకుమార్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలు చేయకుండా తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకున్నామన్నారు అదే విధంగా ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలాంటి కుట్రలు కుతంత్రాలు చేయడం మంచి పద్ధతి కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, ఎంపీపీ నాగరాణి, జడ్పిటిసి సుకుమార్, వైఎస్ ఎంపిపి బట్ట సుబ్రహ్మణ్యం, స్థానిక ఎంపీటీసీ రాధిక పురం రెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, బొమ్మయ్యపల్లి సర్పంచ్ గోవిందయ్య, చిత్తూరు జిల్లా స్టీరింగ్ కమిటీ శివాజీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భీమా శంకర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ వెంకటేష్, గురువారెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, యనమల మంద నాగరాజు, రోసి రెడ్డి, వెంకటాచలం, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ఘన స్వాగతం



రేణిగుంట, సెప్టెంబర్ 28: గౌరవ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై. చంద్రచూడ్ గారు తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత సిజెఐ గారికి ఘన స్వాగతం లభించింది.

జస్టిస్ పి.కృష్ణమోహన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి అండ్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ ఆఫ్ చిత్తూరు జిల్లా, జస్టిస్ వై. లక్ష్మణరావు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఏపీ హైకోర్టు, జస్టిస్ రాఘవ స్వామి రిజిస్ట్రార్ ప్రోటోకాల్ హైకోర్టు ఆఫ్ ఏపీ, జస్టిస్ రామకృష్ణ రిజిస్ట్రార్ మేనేజ్మెంట్ హై కోర్టు ఆఫ్ ఏపీ, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, చీఫ్ ప్రోటోకాల్ ఆఫీసర్ గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, పి కోటేశ్వరరావు ప్రోటోకాల్ మెజిస్ట్రేట్, ధనుంజయ నాయుడు ప్రోటోకాల్ సూపరింటెండెంట్ తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

రేపు ఆదివారం ఉదయం భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## టీటీడీ లడ్డు వివాదం విచారణ కోసం ఏర్పడిన

# ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తిరుపతికి చేరిక

తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తిరుపతికి చేరుకుంది. సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమల వెళ్లనున్నారు. ఇప్పటికే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుపతికి చేరుకున్నారు. వందే భారత్ రైలులో ఇద్దరు డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, ఉమా మహేశ్వర్ (విజయవాడ), సూర్యనారాయణలు సీఐ సత్యనారాయణ (అన్నమయ్య జిల్లా) తిరుపతికి చేరుకున్నారు. సిట్లో సభ్యుడు తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు స్థానికంగా ఉంటూ విచారణకు సహకరించనున్నారు. ముందుగా పోలీసు గెస్టు హౌస్కు చేరుకున్న సిట్ బృందం.. ఆపై తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమలకు వెళ్లి టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలని సిట్ బృందం కలువనుంది. ఆపై తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం సభ్యులు దర్శించుకోనున్నారు. ఆ తరువాత తిరుమల అన్నమయ్య భవన్ సిట్ సమావేశం కానుంది. కాగా... తిరుమల లడ్డూ వివాదాన్ని సీరియస్గా తీసుకున్న సర్కార్ నెయ్యి కల్తీపై విచారణకు సిట్ను నియమించిన విషయం తెలిసిందే. గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని సిట్ అధిపతిగా నియమించింది. సిట్ డీఐజీగా విశాఖ రేంజ్లో పనిచేసిన గోపీనాథ్ జెట్టిని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించారు. సిట్ ఎస్పీగా కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమించారు. మరి కాసేపట్లో ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఈ సిట్ టీమ్లో మరి కొంతమంది డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలను ఏపీ ప్రభుత్వం నియమించనుంది. కాగా.. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు ఎన్డీడీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన నిజానిజాలు వెలుగు లోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వెంటనే చంద్రబాబు ప్రభుత్వం సిట్ను ఏర్పాటు చేసింది.

## జగన్మోహన్ రెడ్డి ఒక్కటి గుర్తు పెట్టుకో

# మేమేమి మీ ఇల్లు గేట్లకు తాడులు కట్టలేదు

**నువ్వే గతంలో ఏం చేసావో గుర్తు పెట్టుకో!**

**తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ గొల్ల నరసింహ యాదవ్ గారు**




జరుగుతున్న వివాదాలు సంబంధించి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తిరుపతి పర్యటనకు వస్తారని చెప్పడం జరిగింది జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో స్వామివారికి జరిగిన అపచారాల్లో లడ్డు ప్రసాదాలు కు కల్తీ నెయ్యి వాడడం, భారీ ఎత్తున సివిల్ వర్క్ లకు సంబంధించి భారీ ఎత్తున నిధులను రాజకీయ లబ్ధికు ఖర్చు పెట్టుకున్నారు వీటన్నిటి కారణంగా జగన్మోహన్ రెడ్డి తిరుమలకు వచ్చేందుకు నైతిక హక్కు లేదని తెలిపారు. శ్రీవారి భక్తులు మరియు మట్ట పెద్దలు, స్వామీజీలు జగన్మోహన్ రెడ్డి తిరుపతికి రాకూడదని వాళ్లు శాంతియుతంగా మీడియా ద్వారా నిరసన తెలిపారు.

నిన్న జగన్మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమలకు వచ్చేందుకు తనను అడ్డగించారని మీడియాకి చెప్పారు నేను జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్న మీరు తిరుమల కు రాకూడదని ఎవరైనా పోలీసులు నోటీసులు ఇచ్చారా? నిన్ను ఎవరు అడ్డుకున్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకున్నదని ఏ విధంగా మీడియాతో అబద్ధాలు చెబుతావు జగన్ రెడ్డి మీ నాయకులకు నోటీసులు ఇచ్చారు అది ఏమని ఇచ్చారంటే ఈ విధంగా మీ అధినాయకుడు తిరుపతి జిల్లా వచ్చేందుకు కడప జిల్లా నుండి తిరుపతికు వేలాదిమంది జనాన్ని తరలిస్తుండగా అది కరెక్ట్ కాదని ఇక్కడ తిరుమలలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి వేలాదిమంది భక్తులు తిరుమలకు హాజరవుతారు ఇక్కడ ఏదైనా గొడవలు సృష్టించే అవకాశం ఉన్నందున పోలీస్ వారు పోలీస్ యాక్ట్ 30 ప్రకారం ఎవరైనా గొడవలు అల్లర్లు సృష్టిస్తే కఠినంగా శిక్షింపబడతామని పోలీస్ వారు నోటీసులు మీ నాయకులు ఇచ్చారు ఏదైనా సభలు, ర్యాలీలు నిర్వహించుకొనుటకుపోలీస్ పర్మిషన్ తీసుకోవాలని మీ నాయకులకు నోటీసులు ఇచ్చారు ఇది తప్పు?

జగన్మోహన్ రెడ్డి ఒక్కటి గుర్తు పెట్టుకో మేమేమి మీ ఇల్లు గేట్లకు తాడులు కట్టలేదు నువ్వే గతంలో ఏం చేసావో గుర్తు పెట్టుకో గతంలో నువ్వు ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత అయినటువంటిమా అధినాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఇంటి నుండి బయటకు రానివ్వకుండా పోలీసుల ద్వారా నీ అధికార దర్పాన్ని చూపించావు

హిందువులు కాకుండా అన్య మతస్తులు తిరుమలకు వస్తే డిక్లరేషన్ ఇచ్చి వెళ్లడం ఎప్పటినుంచో వస్తున్న ఆనవాయితీ జగన్ రెడ్డి నువ్వు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిక్లరేషన్ ఇవ్వలేదు, మా నాన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుడిక్లరేషన్ ఇవ్వలేదు అనేది కాదు ఇది అన్యమతస్తులైన అందరికీ వర్తిస్తుంది. గతంలో రాష్ట్రపతి అయినా కూడా తిరుమలలోని డిక్లరేషన్ గౌరవిస్తారు ఎక్కడైనా కూడా ఆయా మసీదులు గాని, క్రిస్టియానిటీ చర్చలు గాని వారి వద్దకు వెళ్ళినప్పుడు వారి నిమ నిబంధనలను గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు కానీ నువ్వు నా మతం మానవత్వం అని చెప్పావు ఏది మానవత్వం చెప్పు జగన్ రెడ్డి?

మా అది నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ చేసినప్పుడు మేము స్వామివారి పటం తీసుకుని అలిపిరి వద్దకు కాలినడకన వెళ్లేందుకు కూడా పోలీసు వారు అడ్డుకొని అరెస్ట్ చేశారు ఇక్కడ ఉన్న కొంతమంది వైఎస్ఆర్సిపిపార్టీ నాయకులు ఉపన్యాసాలు చెప్తున్నారు మాజీ తుడా చైర్మన్, మాజీ ప్రభుత్వ విప్పు, మాజీ ఎమ్మెల్యేచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అడుగుతున్నా మమ్ములను అడ్డుకున్నప్పుడు ఏమైంది నీ భక్తి ప్రవర్తులు చెప్పు చెవిరెడ్డి? నేను కూడా తుడా చైర్మన్ గా పనిచేశాను, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా పని చేశాను, ప్రజా నాయకుడిగా పనిచేస్తున్నాను మేము మా ఇంటి నుండి కాలినడకన స్వామి వారి చిత్రపటంతో పోతూ ఉంటే అడ్డగించారా లేదా మీరు? ఆ పొద్దు మీ నీతులు ఏమయ్యాయి ఈరోజు మేము ఎక్కడ గాని అడ్డగించే కార్యక్రమం ఎవరూ చేయలేదు మీకు మీరుగా టూర్ ఫిక్స్ చేసుకున్నారు మీకు మీరుగా బ్యానర్లు కట్టుకున్నారు మీకు మీరుగా విరమించుకున్నారు మళ్ల దానికొక ప్రెస్ మీట్ కాబట్టి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో కొండమీద ఎన్ని అక్రమాలు, అవినీతి పనులు జరిగాయో అన్ని బయట వస్తాయి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటారు 3000 గుడ్లు కట్టించాడంట ఈ గుడ్లన్నీ జగన్ రెడ్డి ఇంటి సొమ్ముతో కట్టించారా? ఏదైతే శ్రీవాణి ట్రస్ట్ ఎన్ని గుళ్ళు కాంట్రాక్టులు ద్వారా అక్రమాలకు పాల్పడ్డారు తొందరలో అన్ని బయట వస్తాయి ఈ కార్యక్రమంలో కార్యాలయం కార్యదర్శిచేజర్ల మనోహర చారి, జిల్లా కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, బీసీ నాయకులు హేమంత్ యాదవ్, కట్ట జయరాం, భరణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క దళితుడికి దర్శన భాగ్యం కలగలేదని చెప్పించు జగన్

**మాజీ సీఎం మాటలపై బిజెపి సవాల్**

మాజీ సీఎం హోదాలో ఉన్న తనకే .. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవడం కష్టసాధ్యంగా మారిందని .. అలాంటిది దర్శన విషయంలో సామాన్య దళితుడి పరిస్థితి ఏమిటని జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం .. కుల చిచ్చు పెట్టినట్లు ఉందని.. బిజెపి నేతలు భాను ప్రకాష్ రెడ్డి , కోలా ఆనంద్ , సామంచి శ్రీనివాస్ , డాక్టర్ శ్రీహరి రావు , పొనగంటి భాస్కర్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. తిరుమల శ్రీవారి ముందు ఎంతటి వారైనా స్వల్పమేనన్నారు. అలాంటిది జగన్మోహన్ రెడ్డి ఎంతటివాడో తేల్చుకోవాలన్నారు. అసలు శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇవ్వడంలో ఇబ్బంది ఏమిటో తెలియజేయాలని జగన్ ను ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర మతస్తులు ఎంతటి వారైనా డెకరేషన్ ఇచ్చే వెంకన్నను దర్శించుకుంటారని స్పష్టం చేశారు. శ్రీవారి దర్శన విషయంలో దళితులు ఎవ్వరైనా ఇబ్బంది పడుంటే మీడియా ముందు ప్రవేశ పెట్టాలని సవాల్ విసిరారు.

## మానవత్వమే లేని జగన్ మతం మానవత్వం అంట

**టిడిపి నేతల విమర్శ**



తన మతం మానవత్వం అని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం పట్ల.. గత వైసిపి చరిత్రను తిరగదోడితే మానవత్వే కానరాదని.. తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్ , హేమంత్ యాదవ్ , చేజర్ల మనోహర్ ఆచారి తదితరులు విమర్శలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. రాష్ట్రం తో పాటు టీటీడీ పాలకమండలి లో జగన్ బంధుగణానికి గతంలో పట్టం కట్టడంలోనే జగన్ మానవత్వం బహిర్గతం అవుతున్నదన్నారు. అవినీతికి కేరాఫ్ వైసిపి అన్నారు. 13 ఆక్ట్ ప్రకారం గతంలో తాము శాంతియుత కార్యక్రమాలకు వైసీపీ ప్రభుత్వాన్ని పర్మిషన్ అడిగినా ఇవ్వలేదని.. హౌస్ అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు తిరుమలకు రాకనే జగన్ ను పోలీస్ యంత్రాంగం అడ్డుకున్నట్లు తప్పుడు ప్రచారం చేయడం తగద న్నారు. ఈరోజు సాప్ నూతన చైర్మన్ గా నియమితులైన.. రవి నాయుడు ర్యాలీకి పాలక కూటమిలో తాము ఉన్నా కూడా పోలీస్ పర్మిషన్ తీసుకున్నామని .. నీతి నిజాయితీలతో కూడిన వ్యాఖ్యలు చేశారు.

## ఏచూరి మృతి వెనుక బిజెపి కుట్ర

**కాంగ్రెస్ పార్టీ ఆరోపణ**



జాతీయ నేత సీతారాం ఏచూరి మరణం వెనుక.. భారతీయ జనతా పార్టీ హస్తం ఉందని.. మాజీ కాంగ్రెస్ మంత్రి చింతామోహన్ సంచలన వాక్యాలు చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి , శాంతి యాదవ్ , మించల తేజోవతి , ముని శోభ , వెంకటేష్ గౌడ్ తదితరులతో కలిసి చింతా మాట్లాడుతూ .. ఎంబీబీఎస్ చదివిన ఓ డాక్టర్ గా అనుభవంతో చెబుతున్నానని.. సీతారామ్ ఏచూరి హాస్పిటల్ నందు చికిత్స పొందుతుంటే.. ఏచూరి పక్క బెడ్ లో స్వైన్ ఫ్లూ రోగిని ఉంచడంలోనే కుట్ర బయటపడుతున్నదని ఆరోపించారు. జాతీయ నేత ఏచూరి కేంద్ర పాలక పార్టీకి అడ్డు అని ఈ కుట్ర చేశారన్నారు. తిరుమల లడ్డు విషయంలో 317 రూపాయలకి నెయ్యి ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఈ నెయ్యిని పరిశీలిస్తే అది నూనెగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. నెయ్యి తయారీ కోణంలో ఆలోచిస్తే.. టీటీడీ ద్వారా ప్రతి నిరుద్యోగికి ఐదు ఆవులు ఇచ్చి.. తద్వారా నెయ్యిని సేకరించి .. నిరుద్యోగుల సమస్య తీరుస్తూ ... స్వచ్ఛమైన నెయ్యిని శ్రీవారి కైంకర్యాలకు , లడ్డు ప్రసాదాలకు ఉపయోగించు కోవచ్చు .. కదా అని విలువైన సలహాలను అందజేశారు.

## విష జ్వరాల పట్ల అప్రమత్తత అవసరం.

## ఎంజి ఎం ఆసుపత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్.



శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 28,మనం న్యూస్.విష జ్వరాల పట్ల అప్రమత్తత అవసరంఅని ఎంజి ఎం ఆసుపత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ సూచించారు. శనివారం మండలంలోని ముళ్లపూడి గ్రామంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా శ్రీకాళహస్తి నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి గురవయ్య , మండల కార్యదర్శి . శివకుమార్, ఏఐటీయూసీ శ్రీధర్ ల అభ్యర్థన తో ఎం జి ఎం ఆసుపత్రి వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలకు కావలసిన ఆరోగ్య సలహాలు, మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మయూర్ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం లో మార్పు దృష్ట్యా ప్రజలు పల్లెల్లో జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని వారికి తగు వైద్య సేవలు అవసరమని అడిగిన వెంటనే డాక్టర్స్ ని పంపి ఉచితంగా వారికి తగు చికిత్స లు చేశామని అలాగే ప్రజలు ఇలాంటి విష జ్వరాల పట్ల జాగ్రత్త అవసరం అని తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య సిబ్బందికి ముళ్లపూడి గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


## భగత్ సింగ్ జయంతి సందర్భంగా రక్తదానం



భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని శనివారం సిమ్స్ బ్లడ్ బ్యాంకులో 20 మంది దాతలు రక్తదానం చేశారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే రీతిలో యువత ఉండాలని, రోగులకు రక్తం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడినట్లు ఉంటుందని దాతలు పేర్కొన్నారు రక్త దానం చేసిన వారిలో పట్టా మునిదీప్, నూతన ప్రసాద్, శ్రీకాంత్, ఎల్ కె. నాయుడు, లలిత్, సాయిరాం, నవీన్, మహమ్మద్ రఫీ, బాలాజీ తదితరులు ఉన్నారు.

## పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

**ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం**




కుప్పం సెప్టెంబర్ 28 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం అన్నారు. శనివారం కుప్పం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కుప్పం నియోజకవర్గం లో ఎంతోమంది కార్యకర్తలు నాయకులు గత ఐదు సంవత్సరాలలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కుప్పంలో గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఒక యుద్ధం లా పోరాడారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆర్థికంగా ఎదగడానికి పార్టీ అన్ని విధాల తోడ్పాటును అందిస్తుందని, కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించే విధంగా పార్టీ నాయకత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

## పరుష వెంకటేశ్వరునికి ఘనంగా పూజలు



సోమల సెప్టెంబర్ 28 మనం న్యూస్ : పెరటాసి నెల రెండవ శనివారం సోమల తిరుపతి ప్రధాన రహదారిలోని శ్రీ పరుష వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి అర్చకులు వేణుగోపాల స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. మహా మంగళ హారతి సమర్పణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా సోమల మండలం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఉపవాసాలతో పిండి తలిగలి వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం



శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు చివరి రోజు తెప్పోత్సవం ముగింపు తర్వాత రాత్రి శ్రీ స్వామి వారు వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ గురు ప్రసాద్ గారు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారి ఆలయంలో గణపతి హెూమం సేవలో పాల్గొన్న రష్యా దేశానికి చెందిన సుమారు 45 మంది భక్తులు, తర్వాత స్వామివారి దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, స్థానాచార్యులు ఫాణి కుమార్ శర్మ టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్ తదితరులు ఉన్నారు. శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం -1,00,116/- రూపాయలు దాత - %ూ%. రఘురాం గారు, నెల్లూరు వాస్తవ్యులు, వీరికి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ వాసు తదితరులు ఉన్నారు. స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామివారి నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం -1,00,116/- రూపాయలు దాత - శ్రీ రాజేంద్రప్రసాద్ గారు, హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

## ఆలయంలోకి సంప్రదాయ వస్త్రాధారణతో రండి




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28,మనం న్యూస్.శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం వచ్చే భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి రావాలని ఇంచార్జి ఈఓ చంద్రశేఖర్ ఆజాద్ కోరారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంప్రదాయ వస్త్రధారణ పై ఇన్చార్జి ఈవో ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల క్రితం బాధ్యతలు తీసుకున్న ఆయన ముందుగా ఆలయంలో పనిచేసే అన్ని శాఖ ల సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణతో ఉండాలని నిబంధన పెట్టారు. సిబ్బంది అందరూ పాటిస్తున్నారు. అదేవిధంగా భక్తులు కూడా సంప్రదాయ వస్త్ర ధారణ పాటించి సహకరించాలని ఆయన బోర్డులను ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ పై మండల స్థాయి వ్యాసరచన పోటీలు



చౌడేపల్లి సెప్టెంబర్ 28 మనం న్యూస్: స్థానిక ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి వ్యాసరచన పోటీలు జరిగాయి ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ప్రసంగిస్తూ రాబోయే ఐదు సంవత్సరాల లో ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలో విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యాసరచన రూపంలో తెలియజేయడమే స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఇందులో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా రాష్ట్రస్థాయిలో పోటీపడతారని ఆ తర్వాత అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారి సలహాలను ప్రభుత్వం తీసుకొని రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళికలను తయారు చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ ఆనంద్ శివశంకర్ రెడ్డి మునిరత్నం మురళి అరుణకుమారి ఈశ్వర్ మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నాయకుని గుడి గా పిలవబడే

## అభయాంజనేయ స్వామి సన్నిధిలో దారపనేని , గుత్తి రాజా



కనిగిరి సెప్టెంబర్ 28 మనం న్యూస్: కనిగిరి నియోజకవర్గం పామూరు పరిసర ప్రాంత ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచే నాయకుని దేవస్థానం శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు బాలాజీ జువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చి వరములను ప్రసాదించే అభయాంజనేయ స్వామి దర్శనము ఎంతో పుణ్యాత్మకమని, దేవస్థానం ప్రధాన అర్చకులు విఠపు కుమారస్వామి తెలిపారు. దేవస్థానంలో గుత్తి వెంకటరాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, గద్దె సుబ్బయ్య, మిరియం సుబ్బరాయుడు, మట్లి రాహుల్ యాదవ్ , పోక నాయుడు బాబు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసిపి నాయకులు



శాంతిపురం మండలం సెప్టెంబర్ 28 మనం న్యూస్ : శనివారం పలు దేవాలయాలలో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను ప్రసాదాన్ని భ్రష్టు పట్టించేలా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వైసీపీ నేతలు మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కెనుమాకుల పల్లి కోదండరాముల స్వామి దేవాలయంలో చౌడంపల్లి శ్రీరాములు దేవాలయంలో నంజంపేట కోదండ రామస్వామి దేవాలయంలో బెల్లకోగిలలో ఈశ్వరుని దేవాలయంలో దండి కుప్పం వెంకటేశ్వర దేవాలయంలో మండలంలో ఇంకా పలు దేవాలయాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి,వైసీపీ నాయకులు సర్పంచులు ఏవి జయరాం పద్మ భాస్కర్ ఫారెస్ట్ మాజీ డైరెక్టర్ కృష్ణమూర్తి ఎంపీటీసీ రాజప్ప కెనుమాకులపల్లి పార్టీ అధ్యక్షులు నాదముని మురళీమోహన్ రెడ్డి ఆనంద్ రెడ్డి అశ్వత్ నారాయణ లోకేష్ రెడ్డి కేశవరెడ్డి శంకర్ రామ్మూర్తి అప్పిరెడ్డి శంకరప్ప దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

# మా సుధమ్మ..వేడుకలతో పులకించిన పల్లె సీమలు .!

**అవధులు లేని ఆనందాలతో పెల్లుబికిన అభిమానాలు**

**మా తోడుకు నీడయ్యావంటున్న మహిళా మణులు**



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 28 మనం న్యూస్: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులి వర్తి సుధారెడ్డి పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి శ్రేణులతో కలిసి వాడవాడలా ఘనంగా నిర్వహించారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే సుజాత శివకుమార్ తన స్వగృహం నందు పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు కొట్టే సుజాత మాట్లాడుతూ పులివర్తి సుధా రెడ్డి మహిళా అభ్యుదయం కోసం అహర్నిషలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాల తర్వాత తెలుగుదేశం పార్టీకి జీవం పోసేలా చంద్రగిరిలో పులివర్తి నాని ఎమ్మెల్యే గా విజయం సాధించడం వెనక ఆమె చేసిన పోరాటాల కృషి ఫలితమే,నేడు మహిళల ఆత్మగౌరవానికి భరోసా అన్నారు . మహిళల సమస్యల పట్ల సుధా రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళల కష్ట సుఖాలలో తోడునీడుగా ఉండే పులివర్తి సుధా రెడ్డికి యావత్ మహిళా మణులు వెన్నంటి ఉంటూ ఆమె నాయకత్వానికి నీరాజనాలు పలుకుత ఎన్నామన్నారు. మహిళా సాధికారత కోసం సుధారెడ్డి మరిన్నో పదవులను అలంకరించాలని కోరారు. ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేకును కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టుకొని తమ అభిమాన ఆనందాలను వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు

# లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణం





రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్.%ూ%. వెంకటరత్నం సూచనల మేరకు తిరుపతి కార్పొరేషన్ , గాలి స్ట్రీట్ రాస్ పొదుపు సంఘాల మహిళలు బొమ్మగుంట లోని శ్రీ పద్మావతి ప్రార్థన మహిళా మండలి నందు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభను సంతరించే విధంగా, కనుల పండుగగా, వినులు వీక్షించే విధంగా, అంగరంగ వైభవంగా, గోవింద నామస్మరణతో, వేద పండితుల మంత్రాలతో శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం మాట్లాడుతూ సామూహికంగా అందరూ కలిసి ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల లోక ప్రాప్తి , కుటుంబాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.

సృష్టికి మూలమైనటువంటి మహిళలు సామూహికంగా వ్రతాలు, పూజలు చేయడం ద్వారా సమ సమాజ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

శ్రీ పద్మావతి ప్రార్థన మహిళా మండలి అధ్యక్షులు శ్రీమతి మహాలక్ష్మి మాట్లాడుతూ రాస్ చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలు ముఖ్యంగా మహిళల్లో చైతన్యం కోసం మహిళా సాధికారత లక్ష్యంగా వీరి కృషి అభినందనీయమన్నారు.

రాస్ జాయింట్ సెక్రెటరీ శ్రీమతి మమత మాట్లాడుతూ మహిళలందరి కోసం లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణం చేయడం మంచిదని ,వేదాలు, ఉపనిషత్తులను అనుసరించి కళ్యాణం లో ఉండే వివిధ క్రతువులను మహిళలకు వివరించి పూజించడం సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించడం వాటిపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

అనంతరం ఈ కార్యక్రమంలో నిరుపేదలను గుర్తించి వారికి ట్రై సైకిల్, చేతి కర్రలు, దుప్పట్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ %ఎ%. నాగరాజు , సిబ్బంది వాణి, నాగరాజు, లీలా కుమారి, క్లస్టర్ లీడర్లు నగీన, విజయమ్మ, శారద, ముంతాజ్, హసీనా ,350 మహిళలు పాల్గొన్నారు.










# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,28 సెప్టెంబర్,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని శనివారం ఉద యం నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అందులో ప్రధానంగా చెన్నై హైకోర్ చీఫ్ జస్టిస్, కె.ఆర్.శ్రీరామ్, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.సెంథిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కృష్ణ మోహన్, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ్, మాజీ ఎంపీ పిల్లి సుభాష్, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, తెలంగాణ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీటీడీ లడ్డు వివాదం విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి. వేరు వేరుగా శ్రీవారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికా రులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగ నాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తరతరాల వారసత్వ సంపద మన జానపదం..

**శ్రీసిటీలో జానపద సంస్కృతి, కళలపై అలరించిన చిగిచెర్ల కృష్ణారెడ్డి ప్రసంగం**






శ్రీసిటీ, సెప్టెంబర్ 28, 2024: శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్ లో శనివారం నిర్వహించిన జానపద సంస్కృతి, కళలపై సాగిన ప్రసంగ కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది. హైదరాబాద్ శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకులు ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి తనదైన శైలిలో వివిధ కథలు, పాటలు, మాండలికాలతో ప్రసంగం సాగించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు.

కృష్ణారెడ్డి తన ప్రసంగంలో.. "జానపదం అంటే జన పదం. ఈ జన పదానికి పుట్టినిల్లు పల్లెటూళ్ళు. ఆ పల్లెల్లోని జనం నోట తరతరాలుగా అలవోకగా వస్తున్న పదాలు, పాటలే జానపద గేయాలు. సామెతలు, పొడుపుకథలు, గేయాలు, కథలు, కథాగేయాలు, వాద్యాలు, తిట్లు ఇవన్నీ జానపద సాహిత్యంలో భాగం. నృత్యాలు ఇందులో అంతర్భాగం. రెండు తెలుగు రాష్ట్రాలలో దీనికి ఎంతో చరిత్ర, ప్రాముఖ్యత వుంది. జానపద కళలను పలు కళా రూపాల వర్గీకరణలతో విభజించి ప్రదర్శనలు చేస్తారు. వీటిలో వెస్టే నృత్యాలు, కథా గానాలు, బృంద నృత్యాలు, స్త్రీల నృత్యాలు, నాటకాలు, జంతు ఆటలు, బొమ్మలాటలు ప్రధానమైనవి. వెస్టే నృత్యాలు ఒక్కరు మాత్రమే ప్రదర్శన చేస్తారు. కథా గానాల్లో కనీసం ముగ్గురు వుండి వివిధ గ్రామ దేవతల గురించి గానాలు చేస్తారు. వీటిలో పిచ్చు గుండ్ల కథ, ఉగ్గ కథ, కొమ్ము, పట్టం కథలు వున్నాయి. బృందాలుగా ఏర్పడి చేసే బృంద నృత్యాలలో కోలాటం, చెక్క భజన, తప్పెట, కీలు గుర్రం, మరకాలు ప్రధానంగా వాడుకలో ఉంది. ఆడవారు మాత్రమే పాల్గొనే స్త్రీల నృత్యాల్లో గొబ్బి నృత్యం, బతుకమ్మ, జడ కోలాటం ప్రముఖమైనది. బతుకు జీవనంలో భాగంగా జంతువులను మచ్చిక చేసుకుని సాగించే జంతువులాటలో గంగిరెద్దులాట, పాము ముంగీసు ఆట, ఎలుగుబంటి ఆటలు వున్నాయి. ఇక బొమ్మలాటల్లో తోలు బొమ్మలాట, బుట్ట, చెక్క, తాటాకు బొమ్మలాటలు ప్రదర్శనలు ముఖ్యమైనవి. అక్షర జ్ఞానం, సంగీత జ్ఞానం, శిక్షణ లేకున్నా ఎంతో అర్థవంతంగా, లయ, శృతి బద్ధంగా సాగేదే జానపద కళల ప్రత్యేకం" అంటూ పేర్కొన్నారు.

రాయలసీమ ప్రాంతంలో జానపద కళల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వీధి నాటకాలు, కడపలో భజనలు, కర్నూల్ లో గురవయ్య నృత్యం, అనంతపురంలో ఉరుముల నృత్యం ప్రధానమైనదిగా పేర్కొంటూ, వివిధ పాటలు, పద్యాల రూపంలో వాటిని వివరించారు. ఎంతో గొప్పదనమున్న జానపద గేయ సంపదను మన తరువాతి తరాల వారికి అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న ఆయన, ప్రతి ఒక్కరు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు.

చిగిచెర్ల కృష్ణారెడ్డి జానపద ఉపన్యాసాన్ని ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, అంతరించిపోతున్న జానపద సంపదను పరిరక్షించే ప్రక్రియలో తమ వంతు చేయుత అందిస్తామని చెప్పారు. శ్రీసిటీ ప్రాంతంలో ఆధ్యాత్మిక, సాహిత్య వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో శ్రీవాణి వేదిక ద్వారా ఈ తరహా మంచి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

### గోపూజ మహెూత్సవం..

జానపద కళలపై ప్రత్యేక కార్యక్రమంతో పాటు పెరటాశి నెల రెండవ శనివారం ప్రాశస్త్యం దృష్ట్యా శ్రీసిటీ శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోపూజ మహెూత్సవాన్ని నిర్వహించారు. శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి తదితరులు భక్తి శ్రద్ధలతో గోపూజలో పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా
# భద్రతపరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**టిటిడి అదనపు ఈవో**

తిరుమల,28సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి అదనపు ఈవో భద్రతా ఏర్పాట్లపై విస్తృతంగా సమీక్షించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం, వాహనసేవలు జరిగేలా చూడాలని టీటీడీ, పోలీసు ఉన్నతాధికారులను అదనపు ఈవో కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గరుడసేవ రోజు ఇటువంటి ఇబ్బంది లేకుండా గ్యాలరీలకు అన్నప్రసాదాలు చేరేలా చూడాలని అదనపు ఈఓకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాల్లో టీటీడీ భద్రత, జిల్లా పోలీసులు పరస్పరం సమన్వయం చేసుకోవాలన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లను మరియు కార్యక్రమాలను నిశితంగా పర్యవేక్షించడానికి ముఖ్యమైన అధికారులతో ప్రత్యేకమైన వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు ఏర్పాటు చెయ్యాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో జె ఈ ఓ వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద గండం నుండి కాపాడు మహాప్రభు..

**వాహనదారుల, ప్రయాణికుల వేడుకోలు**

**అధికారులు స్పందించకపోవడంతో ప్రయాణ సమయంలో నరకయాతన చూస్తున్న వాహనదారులు**

**ఆదమరిస్తే అంతే సంగతులు...**

**అర్ధరాత్రి ఆదమరిస్తే ఆసుపత్రికే**

**పగటిపూట ఆదమరిస్తే పగటి చుక్కలు చూస్తూ వాహనాలను షెడ్లకు తరలిస్తున్న వాహనదారులు....**



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: వరదయ్యపాలెం మండల కేంద్రంలో గోవర్ధనపురం సమీపంలో గల వంతెన బీటల వారి దారుణంగా పగుళ్లు ఏర్పడ్డ వైనం...

వినాయక చవితి పండుగ ముందు వార్త రావడంతో స్పందించిన లోక ఫౌండేషన్ (శ్రీ మా అమ్మ భగవాన్ ఆశ్రమం) గుంతలు పూడ్చిన... ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులకు... ఆ ఆనందం తాత్కాలికమే... ఫలితం లేకపోయింది... కారణం.... వంతెన సమీపంలోనే పైప్ లైన్ వేస్తున్న కారణంగా నీరు నిండి డస్ట్ మొత్తం కొట్టుకొని పోవడంతో తిరిగి భారీ గుంతలు ఏర్పడి... ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి కి గురవుతున్న వైనం....చెన్నై నుండి శ్రీకాళహస్తి వైపుగా తిరుపతికి వెళ్లే వాహనాల దారులు అర్ధరాత్రి ఆదమరిస్తే వాహనంతో పాటు ప్రాణాలకు కూడా ప్రమాదమే...పగటిపూట పరిశ్రమలోని కార్మికులు ప్రజలు వాహనాలలో వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్న వైనం....

ప్రపంచీకరణ జరుగుతున్న ఈ కాలంలో స్థానికంగా ఉన్న చుట్టుపక్కల ప్రజలు ఈ గుంతలను చూసి కాలినడకన ప్రయాణం చేస్తున్న అద్భుతాన్ని ఈ ఒక్క ప్రాంతంలోనే బహుశా చూడొచ్చేమో.....!!!

ఏది ఏమైనా శాఖా పరమైన ఇబ్బందులు సంబంధిత శాఖకు ఉండవచ్చు అయినా ఇలాంటి సున్నిత సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉండడం అనర్థాలకు దారితీస్తుంది అనే విషయాన్ని గమనించి అత్యవసర నిధులతో అయినా శాశ్వత పరిష్కారం దిశగా మరమ్మత్తులు చేపడితే బాగుంటుందని స్థానికులు కోరుకోవటం లేదు కాని... ఏకంగా ప్రాధేయ మరియు వేడుకుంటున్న వైనం...ప్రయాణ ప్రమాదాల నుండి వంతెన గుంతల నుండి గట్టెక్కిచ్చమని దేవుడిపై భారం మోపి ప్రాధేయపడుతుండడం కోసమెరుపు....వందలాది భారీ నుండి అతి భారీ వాహనాలు ప్రయాణించే ఈ ప్రధాన రహదారి ప్రాధాన్యతను గుర్తించి

# స్విమ్స్ లో మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఫిజియోథెరపీ కాలేజ్ ఆధ్వర్యంలో 27.09.2024 తేది శుక్రవారం సాయంత్రం 6.00 గం౹౹ శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు "%చీూాానాూ వీఖఖు దీనాూ=ూా ాాదీ౹౹×హీూాాచీ%' "డ్రగ్ ఫ్రీ ఇండియా" కార్యక్రమంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపాల్ ప్రొ? డా? కె. మాధవి గారు మాట్లాడుతూ... నషా ముక్త్ భారత్ అభియాన్ దేశంలోని అన్ని చోట్ల అమలులో ఉన్న మాదకద్రవ్యాల రహిత భారతదేశంగా మార్చే ఒక కార్యక్రమం. ఈ ప్రచారం ఆరోగ్యకరమైన సమాజం వైపు వెళ్లాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. విద్యార్థులు జీవితంలో సరైన మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి ఆలోచన, శారీరక వ్యాయామాలు, మంచి ఆహార సూత్రాలు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడుతుందన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగం మరియు వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సామాజిక జీవితంలో దాని హానికరమైన పరిణామాలను చిత్రీకరించిన విద్యార్థులు స్కిట్ చాలా చక్కగా ప్రదర్శించారని ఈ కార్యక్రమం ద్వారా స్విమ్స్ పేషంట్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సభ్యులు డా? ఎన్.కవిత, డా? కె. సెంథిల్ కుమార్ వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో డా? వి. శ్రీకుమారి, డా౹౹ సి. శాంతి, డా? ఎం. సురేష్ కుమార్, జి.కామేశ్వరి గార్లు పాల్గొన్నారు.దయచేసి పత్రికల వారు ప్రచురించ పార్ధన

## మొగిలి ఘాట్ వద్ద ప్రమాదాల నివారణకు
# చేపట్టే చర్యలను వారంలోపు పూర్తి చేయండి

**మొగిలి ఘాట్ డేంజర్ జోన్ గా వాహనదారులకు తెలిసేలా హోర్డింగ్ లు ఏర్పాటు చేయండి : జిల్లా కలెక్టర్**



(చిత్తూరు సెప్టెంబర్ 28 మనం న్యూస్): మొగిలి ఘాట్ నందు ప్రమాదాల నివారణకు చేపట్టే చర్యలను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాతీయ రహదారులు మరియు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మొగిలి ఘాట్ లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై జాతీయ రహదారులు, రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ప్రధానంగా మొగిలిఘాట్ నందు తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని స్పష్టంగా తెలిసేలా ప్రాణం యొక్క విలువ తెలిసేలా, అతివేగం అనర్థమనే విషయాల పై మరింత స్పష్టమైన అవగాహన కలిగించేలా హోర్డింగ్ లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. చేపడుతున్న ముందస్తు పనులను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని ఎన్ హెచ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ పి డి వెంకటేశ్వర్లు డిటిసి నిరంజన్ రెడ్డి,పిఆర్ ఎస్ ఈ శంకరనారాయణ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**కమిషనర్ ఎన్.మౌర్య**

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం




మన ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అందరూ ఆరోగ్యంగా జీవించగలమని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్చతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయ పరిసరాలు, కార్యాలయం లోపల శుభ్రపరిచే కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ మన ఇల్లు ఒక్కటే శుభ్రం చేసుకుంటే చాలదని, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. అందులో బాగానే శనివారం ఉదయం నగరపాలక సంస్థ పరిసరాలు, కార్యాలయం లోపల పరిశుభ్రత పనులు చేశామని అన్నారు. అక్టోబర్ 1న వినాయక సాగర్ లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 2న విజేతలకు నగదు బహుమతులు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచటం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి బాధ్యత అన్నారు. చెత్తను కాలువలో పడేయడం, కుప్పలు కుప్పలుగా పడేయడం చేయరాదన్నారు. మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి నగర పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అన్ని విభాగల సిబ్బంది తమ కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ.లు మహేష్, రాజు, లలిత, ఏసిపి బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి ఘాట్ రోడ్లో లారీ బోల్తా పడి నడిచి వెళుతున్న మహిళ మృతి


**తిరుమల కొండకు వెళ్తున్న మహిళపై లారీ బోల్తా**

**రోజు ప్రమాదాలే**

**ఏ ప్రభుత్వం వచ్చిన పట్టించకపోవడం దారుణం దారుణం.**

బంగారుపాలెం సెప్టెంబర్ 28. మనం న్యూస్

బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మొగిలి ఘాట్ రోడ్ సమీపన శనివారం ఉదయం 9 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో. తిరుమల కొండకు నడిచి వెళుతున్న ఓ మహిళ పైకి లారీ దూసుకు రావడంతో అదుపుతప్పి లారీ బోల్తాపడముతో 50 సంవత్సరాలు గలమహిళ మృతి చెందిన సంఘటన బంగారుపాలెం ఏఎస్ఐ మల్లప్ప కథల మేరకువివరాలు ఇలా ఉంది. బెంగళూరు నుండి. చిత్తూరు బ్రేక్ ఫెయిల్ అయి అదుపు తప్పి మొగిలి ఘాట్ సమీపున బోల్తాపడముతో ఆ మహిళ మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన మహిళను అంబులెన్స్ ద్వారా బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలించినట్లు పోలీసులు కేసు నమోదు చేసి చర్చిస్తున్నట్లు తెలిపారు







## సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ జ్యోతీశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు పూజలు.

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ : తిరుమల లడ్డు తయారీలో కల్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల వైఎస్ఆర్సిపి నాయకులు పలువురు జ్యోతీశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారువైఎస్ఆర్సిపి మండల నాయకులు చిన్నా, సామర్ల హరి, నక్కా శోభన్ యాదవ్, మహేంద్ర తదితరులు శనివారం వరదయ్యపాలెం మండలం లోని జ్యోతీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆలయ పూజారి స్వామివారికి పూజలు నిర్వహించారు. సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకుడు చిన్నా మాట్లాడుతూ తిరుమల లడ్డు తయారీలో కల్తీపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు వల్ల కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింది అన్నారు.లడ్డు తయారీలో వినియోగించే ఆవు నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగడానికి అవకాశం లేదన్నారు. భక్తులు ఆరాధ్యంగా కొలిచే శ్రీకలియుగ వెంకటేశ్వరస్వామి భక్తుల భక్తి పారవశ్యం దెబ్బతినేలా ముఖ్యమంత్రి ఆరోపణ చేయడం తగదన్నారు.

## పిచ్చి కుక్క కాటు వల్ల రేబిస్ వైరస్ వ్యాధి

**రేబిస్ అవగాహన కార్యక్రమంలో**
**దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్.**

సత్యవేడు, సెప్టెంబర్ 28, మనం న్యూస్,పిచ్చికుక్క కాటు వల్ల రేబిస్ వైరస్లు శరీరంలోకి ప్రవేశిస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ చెప్పారు.శనివారం ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని దాసుకుప్పం పీహెచ్సీలో పిచ్చికుక్క కాటువల్ల తలెత్తే అనర్థాలపై రోగులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ పిచ్చికుక్క కరిచినప్పుడు వాటి లాలాజలం ద్వారా రేబిస్ వైరస్లు వ్యక్తి శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు.కుక్కకాటు వల్ల గాయమైన లోతు బట్టి రేబిస్ వ్యాధి బయటపడుతుంది అన్నారు.అయితే ఈ వ్యాధి వచ్చిన నాలుగు రోజుల్లోపు వ్యక్తి మృత్యువాత పడే అవకాశం ఉన్నట్లు వివరించారు.అందువల్ల పిచ్చికుక్క అయినా,సాధారణ కుక్క అయినా కాటు వేస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకోవాలన్నారు.గతంలో లాగా కుక్క కాటుకు బొడ్డు చుట్టూ ఇంజక్షన్ వేయాల్సిన అవసరం లేదన్నారు.కేవలం 0,3,7,28 రోజుల్లో నాలుగు ఇంజక్షన్లు వేసుకుంటే సరిపోతుందన్నారు.అయితే ఏది ఏమైనా పిచ్చికుక్కలతో చాలా జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,సూపర్వైజర్ నాగజ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,హెడ్ నర్స్ పార్వతి,ఫార్మసిస్ట్ భార్గవి,పలువురు రోగులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ ఆంధ్ర 2047 పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన సంతవేలూరు విద్యార్థిని డి ఝాన్సీ




వరదయ్యపాలెం, సెప్టెంబర్ 28, మనం న్యూస్,స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 విద్యా సంస్కరణలు పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకొని %ణజూ% చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న %ణ% ఝాన్సీ, వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు %ఓజూప్తం% కు చెందిన ఈ విద్యార్థినికి, అదే పాఠశాల కు చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు పి అమృత సహాయకారిగా వ్యవహరించారు సంతవేలూరు %ఓజూప్తం% నుండి వకృత్వ పోటీలో కే నిచిత, కారిపాకం %ఓజూప్తం% నుండి మునిలోహిత ఈ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో సంతవేలూరు ఉపాధ్యాయరాలు %చీ౹౹% లత పాల్గొన్నారు.

## గణితంలో రాత సమస్యలు విద్యార్థులు స్వంతంగా సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి: ఎంఇఓ బాబ్జి



పాకాల, సెప్టెంబర్ 28,మనం న్యూస్:గణితంలో రాత సమస్యలు విద్యార్థులు స్వంతముగా సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. శనివారం మండలంలోని స్థానిక పాకాల యన్.వి.యన్.ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లెక్కలు నందు 20 వరకు ఎక్కాలు నేర్చుకున్నప్పుడే గణిత చతుర్విధ ప్రక్రియలను సులువుగా వేయగలుగుతారని అన్నారు.అదే విధంగా కూడిక,తీసివేత,గుణకారం మరియు భాగాహారం లలో రాత లెక్కలు స్వతహాగా విద్యార్థులు సాధించేలా చూడాలని పేర్కొన్నారు.నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను కూడా విద్యార్థులకు తెలపాలన్నారు. విద్యార్థుల దగ్గర వర్క్ బుక్స్ ,నోట్ బుక్స్ బాగా రాసేలా ఉపాధ్యాయులు చూడాలని కోరారు. అనంతరం పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్,ఉపాధ్యాయులు నజీమా, ,బాల సుబ్రమణ్యం ,రమేష్,రాజేష్,శ్రీధర్,శ్రీలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

## పంట పొలాలపై ఏనుగుల దాడి

**వారం రోజుల నుండి దాడులు చేస్తున్నా పట్టించుకోని అటవీ శాఖాధికారులు**



పాకాల ,సెప్టెంబర్ 28,మనం న్యూస్: పాకాల మండలం పది పట్ల బైలు గ్రామపంచాయతీ పుల్లవాండ్లపల్లె గ్రామ సమీపంలోని పంట పొలాలపై శుక్రవారం రాత్రి ఏనుగుల గుంపు దాడి చేసి మామిడి తోటను, వరి పంటను ధ్వంసం చేశాయి. వారం రోజుల నుండి తమ పంట పొలాలపై ప్రతిరోజూ ఏనుగుల గుంపు దాడులు చేస్తున్నాయని ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని బాధితు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామం తిరుపతి జిల్లా పరిధిలో , పంట పొలాలు చిత్తూరు జిల్లా పరిధిలో ఉన్నాయని దీనివలన ఇరు జిల్లాల అటవీ శాఖాధికారులు తమ పరిధిలోనిది కాదంటూ పట్టించుకోవడం లేదని ఏనుగులు దాడి చేస్తుండడంతో పంట సాగుచేసిన తమకు తీవ్ర నష్టం కలుగుతోందని బాదిత రైతుల విలపిస్తున్నారు . ఇకనైనా అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టి తమకు నష్టపరిహారం ఇప్పించడంతోపాటు ఏనుగులు రాకుండా తమ పంటలను కాపాడాలని కోరుకుంటున్నారు.

## జె సి ఎస్ కన్వీనర్ రాకేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



బుచ్చినాయుడు కండ్రిగ,సెప్టెంబర్ 28,మనం న్యూస్. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాపాలు ప్రక్షాళన జరగాలని కోరుతూ శనివారం బుచ్చినాయుడు కండ్రిగ శ్రీనివాసుని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చంద్రబాబు నాయుడు వెంకటేశ్వర స్వామి మీద రాజకీయాల చేసి శ్రీవారిని రోడ్డు మీదకు తేవడం అపచారమని రాకేష్ అన్నారు.శ్రీవారి లడ్డు ప్రసాదంగా తీసుకోవాలంటే భక్తులు భయపడే పరిస్థితిని తీసుకురావడం సరికాదన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు పనిచేసే సిట్ విచారణ కాకుండా సిబిఐ విచారణ కాని సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణకు ఆదేశించాలని కోరారు.కార్యక్రమం లో వైసీపీ నాయకులు ఉగ్గుముడి గురునాధం, మణి నాయుడు,రవిరెడ్డి, అజయ్ రెడ్డి,జయచంద్ర నాయుడు,ప్రసాద్, కోటేశ్వరరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో




శాంతిపురం మండలం సెప్టెంబర్ 28 మనం న్యూస్: శనివారం మండలం లోని సొన్నేగానిపల్లి, దండికుప్పం, కొలమడుగు మరియు శివ రామపురం గ్రామ పంచాయితిలో జరుగుతున్న ఉపాధి హామి పనులను ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై ఎంపీడీవో సంతృప్తి వ్యక్తం చేసారు, ప్రస్తుతం మండలం నందు 2059 మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నారని, ప్రభుత్వా నిబంధనల మేరకు 3800 ఉపాధి హామీ కూలీలతో పనిచేయించాలని తెలిపారు. శివరామపురం పంచాయతీకి చెందిన గట్టూరు గ్రామం నందు గల వడ్డు చెరువులో జరుగుతున్న కాటిల్ పాండ్ లో పని చేస్తున్న కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ కాటిల్ పాండ్ నందు పశు వులు నీళ్ళు త్రాగుటకు అనుకూలంగా ఒకపక్క ఎటవాలుగా ఉంచాలని పనులలో నాణ్యత ఉండాలని టెక్నికల్ గా పనులను సాంకేతిక సహాయకులతో చేయించాలని టిఎ ను ఆదేశించారు. ఉపాధి హామీ పనులలో యంత్రాలకు, అవనీతికి తావు లేదని నిబందనల ప్రకారం పనులు చేయించాలని సిబ్బందికి తెలియజేసినారు. పనుల కల్పనక ఏలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పనులలో నాణ్యత ఉండాలని, నీటి సంరక్షణ పనులు, మొక్కలు పెంపకం తదితర ప్రాదాన్యత పనులను గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు.

# ఘనంగా కుప్పం నియోజకవర్గ ఎస్ జి ఎఫ్ పోటీలు ...





కుప్పం సెప్టెంబర్ 28 మనం న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాల అనుగుణంగా, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా రాణించి జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని కుప్పం షటిల్ బాడ్మింటన్ అధక్ష్యులు డాక్టర్ మహేష్ కోరారు ఈరోజు కుప్పం స్టేడియంలో జరిగిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో స్కూల్ గేమ్స్ నియోజకవర్గం జట్టు ఎంపిక పోటీలకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ మాట్లాడుతూ ముందుగా కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్,ఐఏఎస్ గారి సహాయ సహకారాలను కొనియాడుతూ, ఇక్కడ ఎంపికైన కుప్పం క్రీడాకారులు త్వరలో జరగబోయే అంతర్ నియోజకవర్గ పోటీలలో సత్తా చాటి జిల్లా జట్టుకు ఎంపీ కావాలని ఆకాంక్షించారు పట్టుదలతో ప్రాక్టీస్ చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదు అని మాజీ స్కూల్ గేమ్స్ కార్యదర్శి రామా అన్నారు చదువు క్రీడలు రెండు అవసరమే అని మిట్టపల్లి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ చెప్పారు . ఈ పోటీలకు దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదే విదంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శేఖర్ మరియు కేశవులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు నిర్వాహకులు శేఖర్ , నోడల్ పి డి బి సి సి ఐ ప్యానెల్ అంపైర్ నితిన్, నియోజకవర్గ వ్యాయమ ఉపాధ్యాయులు లోకేష్, మని, వేణు , రమాదేవి , సునీత , చాముండేశ్వరి , హేమలత , స్వాతి , పి ఈ టి లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి.

## అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్





సత్యవేడు, సెప్టెంబర్ 28, మనం న్యూస్,హౌసింగ్ లేఅవుట్లలోని ప్రతి లబ్ధిదారులు వారి ఇండ్ల నిర్మాణాలను గడువుకు లోపు పూర్తి చేసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. శనివారం మండల పరిధిలోని కాలమ నాయుడుపేట, కొత్తమారికుప్పం హౌసింగ్ లేఅవుట్లు వద్ద సత్యవేడు పంచాయతీ కార్యదర్శి ముని రవికుమార్ పర్యవేక్షణలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెలాఖరు లోపు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న పక్క గృహాలను సంబంధిత లబ్ధిదారులు పూర్తి చేసుకుంటే బిల్లులు కూడా వెనువెంటనే జమవుతుందన్నారు.

గడువు పూర్తయిన తర్వాత ప్రస్తుతం కొనసాగుతున్న హౌసింగ్ పథకం అమలయ్య అవకాశాలు ఉండవన్నారు. ఈ పథకంలో ప్రస్తుతం గృహ నిర్మాణాలు పూర్తి చేసుకుంటే ఒక లక్ష 80 వేల రూపాయలు లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుంది అన్నారు. అందువల్ల లబ్ధిదారులందరూ త్వరితగతన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. నిర్మాణానికి సంబంధించి ఏదైనా సమస్య ఉంటే సంబంధిత సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు,హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ సెక్రెటరీ హరీష్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీర్తన,హర్ష,త్యాగరాజు,మహేష్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసిపి నాయకులు

శాంతిపురం మండలం సెప్టెంబర్ 28 మనం న్యూస్: శనివారం పలు దేవాలయాలలో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను ప్రసాదాన్ని భ్రస్టు పట్టించేలా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వైసీపీ నేతలు మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెనుమాకుల పల్లి కోదండరాముల స్వామి దేవాలయంలో చౌడంపల్లి శ్రీరాములు దేవాలయంలో నంజంపేట కోదండ రామస్వామి దేవాలయంలో బెల్లకోగిలలో ఈశ్వరుని దేవాలయంలో దండి కుప్పం వెంకటేశ్వర దేవాలయంలో మండలంలో ఇంకా పలు దేవాలయాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి,వైసీపీ నాయకులు సర్పంచులు ఏవి జయరాం పద్మ భాస్కర్ ఫారెస్ట్ మాజీ డైరెక్టర్ కృష్ణమూర్తి ఎంపీటీసీ రాజప్ప కెనుమాకులపల్లి పార్టీ అధ్యక్షులు నాదముని మురళీమోహన్ రెడ్డి ఆనంద్ రెడ్డి అశ్వత్ నారాయణ లోకేష్ రెడ్డి కేశవరెడ్డి శంకర్ రామ్మూర్తి అప్పిరెడ్డి శంకరప్ప దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

# పరమహంస యోగానంద విద్యాలయ కు డైనమిక్ స్కూల్స్ 2024 అవార్డు




శాంతిపురం మండలం సెప్టెంబర్ 28 మనం న్యూస్ : స్థానిక శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ 2024 వ సంవత్సరానికి గాను డైనమిక్ స్కూల్ అవార్డు ను అందుకున్నారు. ఈ అవార్డును విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ స్వీకరించారు. ఎడ్యుకేషన్ న్యూస్ నెట్వర్క్ బెంగళూరు , హైదరాబాదు లోని ఒక ప్రైవేటు హోటల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక, తెలంగాణ తమిళనాడు, ఒడిస్సా, బీహార్ ,గుజరాత్ లోని 200 పాఠశాలలకు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇస్రో శాస్త్రవేత్తలు మరియు లైఫ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ గిరీష్ కన్నన్ పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. అవార్డు పొందినందుకు విద్యాలయ చైర్మన్ గోపాల్ జి అగర్వాల్ విద్యాలయ సిబ్బందిని అభినందించారు.

# రాళ్ళబూదుగూరు ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ



శాంతిపురం మండలం సెప్టెంబర్ 28 మనం న్యూస్ : మండలంలోని రాళ్ళబూదుగూరు గ్రామపంచాయతీలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సంబంధించిన కరపత్రాలు మరియు స్టిక్కర్లను స్థానిక టిడిపి నాయకులు అభిమానులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో వంద రోజులలో చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో రాష్ట్రం పూర్తిగా ప్రజా సంక్షేమం అభివృద్ధి జరగడానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బసవరాజు, పంచాయతీ కార్యదర్శి సి వనిత, ఏఎన్ఎం హైమావతి,మహిళా పోలీస్ విమల మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.ు

## పదోన్నతిపై బదిలీ అయిన మురళీధర్ కు ఘనంగా వీడ్కోలు






తిరుపతిక్రైమ్,28సెప్టెంబర్ మనం న్యూస్: టాస్క్ ఫోర్సు డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డీ.మురళీధర్ ఏఎస్పీగా పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా టాస్క్ ఫోర్సు ఆయనకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆయన అనంతపురం ఏపీ పోలీసు అకాడమీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆయనకు శాలువ కప్పి, మెమెంటో అందజేసి సత్కరించారు. తరువాత మాట్లాడుతూ గతంలోనూ టాస్క్ ఫోర్సు సేవలందించిన మురళీధర్, మరోసారి టాస్క్ ఫోర్సులో బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఎఎస్పీగా పదోన్నతి కలుగడం పట్ల అభినందించారు. మురళీధర్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్సులో పని చేసిన తనను, మరోసారి అదే సంస్థకు బదిలీ చేశారని, ఇక్కడ నుంచి పదోన్నతి కలుగడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది ఎఎస్పీ మురళీధర్ కు అభినందనలు వ్యక్తం చేశారు.




# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న

కుప్పం సెప్టెంబర్ 28 మనం న్యూస్: స్థానిక హాకింగ్స్ పాఠశాల, కళాశాల విద్యార్థులు విజయవాడ, గుంటూరు వరద బాధితుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి 54,900 రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా హాకింగ్స్ పాఠశాల కళాశాల చైర్మన్ శ్రీ హఫీజ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నతనం నుండే సేవా దృక్పథం కలిగి ఉండటం అలవాటు చేసుకోవాలని, సంఘసేవకురాలుగా మదర్ థెరిసా ఆదర్శప్రాయమని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడం నైతిక బాధ్యతని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మానవతా విలువలు కూడా చాలా అవసరమని, భావి పౌరులకు అవి ఎంతో తోడ్పడతాయని దర్శకులు షబ్బీర్, రఫీక్ పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా చైర్మన్ హఫీజ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణ సింగ్ చౌహన్, కిండర్ గార్టెన్ కోఆర్డినేటర్ శ్రీమతి నదియా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కు నివాళి అర్పించిన సీఐటి యూ నాయకులు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28,మనం న్యూస్. విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 117వ జయంతిని శనివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో భగత్ సింగ్ తెగువను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భగత్ సింగ్ ఆశయాల సాధకులుగా నేటి తరం యువత నిలవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, కుమార్, అన్వర్ బాషా, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా పై పరిశీలన




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28,మనం న్యూస్. శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయం లో శనివారం ఓటర్ల ప్రత్యేక పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో తాసిల్దార్ లక్ష్మి నరసింహారావు, ఎలక్షన్ డిటి రవిచంద్రబాబు సిపిఐ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏఐయఫ్ ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28,మనం న్యూస్.ఏఐయఫ్ ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ జయంతి ని నిర్వహించారు. పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి ఏ ఐ ఎస్ ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు లు సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్నటువంటి విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మత ద్వేషాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ ఏఐఎస్ఎఫ్ నాయకులు జ్యోతి సాయి విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు పవిత్రతను కాపాడండి

## కల్తీ చేసిన వారిని శిక్షించండి



చౌడేపల్లి సెప్టెంబర్ 28 మనం న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక వ్యవస్థ అయిన తిరుమల తిరుపతి లడ్డు పవిత్రతను కాపాడి కల్తీ చేసిన వారిని శిక్షించాలని బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్ రాయల్ కోరారు శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు ప్రపంచంలోనే అతి పవిత్రమైన తిరుపతి లడ్డు ప్రసాదాన్ని భక్తులు స్వీకరిస్తారు అని అలాంటి లడ్డు ప్రసాదంలో ఆవు పంది కొవ్వులను ఇతరత్రా జంతువుల అవశేషాలను కల్తీ చేయడం వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లేనని ఆయన అన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి కలుగజేసుకొని కల్తీ నెయ్యి సరఫరా చేసిన వైసీపీ నాయకుల పై వెంటనే చర్యలు తీసుకుని వెంకన్న భక్తుల మనోభావాలను కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఐటి మోర్చా జిల్లా కార్యదర్శి గందోడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నగొట్టిగల్లు డిప్యూటీ తాహశీల్దార్ గా వాసు దేవ



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 28 మనం న్యూస్: చిన్న గొట్టిగల్లు డిప్యూటీ తహసిల్దార్ గా వాసుదేవ నూతన బాధ్యతలను చేపట్టారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ వాసుదేవ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అని తెలిపారు. గతంలో చిన్నగొట్టిగల్లు ఆర్ఐగా పనిచేసిన అనుభవం ఉండడంతో సమస్యల పరిష్కారంపై పూర్తి అవగాహన ఉన్నట్లు తెలిపారు. ప్రజలకు అందించాల్సిన పౌర సరఫరా నిత్యవసర సరుకులను సకాలంలో అందేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాష రామచంద్రపురం మండల డిప్యూటీ తాసిల్దారిగా బదిలీపై వెళ్లారు.

# నా చిరకాల కల నెరవేరింది: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బుజబుజ నెల్లూరు నేషనల్ హైవే నందు 75 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బైపాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు , సర్వీస్ రోడ్లు పనులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శనివారం పరిశీలించారు. నేను 2014లో మొట్టమొదటిసారిగా నెల్లూరు రూరల్ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత, నెల్లూరు నేషనల్ హైవే లో బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు, మెడికవర్ హాస్పిటల్ జంక్షన్ ల వద్ద ఫ్లైఓవర్ లు లేదా అండర్ పాస్ ల నిర్మాణాలు అత్యంత అవసరమని 2014లో ప్రయత్నాలు ప్రారంభించాను అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆ నాటి కేంద్ర మంత్రి ముప్పవరపు వెంకయ్య నాయుడు సహాయ సహకారాలతో అడుగులు పడ్డాయని ,రెండవసారి ఎమ్మెల్యే గా గెలిచాక పనులు కార్యరూపం దాల్చాయని దురదృష్టవశాత్తు మెడికవర్ వద్ద మంజూరు కాలేదని బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు జంక్షన్ ల వద్ద 75 కోట్లతో ఫ్లైఓవర్ , సర్వీస్ రోడ్లు మంజూరు అయ్యాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో ఈ పనులు మంజూరైనా, నేను అధికార పార్టీ నుండి దూరంగా జరిగాక ఈ పనులు వేగవంతంగా సాగలేదు, ఆగిపోయాయని రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా, నేను నెల్లూరు రూరల్ ప్రజల ఆశీస్సులతో మూడవసారి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే గా గెలిచాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు , నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

మరో నెలలో సర్వీస్ రోడ్లు పూర్తి అవుతాయని బుజబుజ నెల్లూరు , కనుపర్తిపాడు జంక్షన్ ల వద్ద ఒక్క సంవత్సరంలో ఫ్లైఓవర్ / అండర్ పాస్ ల పనులు పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అలాగే మెడికవర్, సుందరయ్య కాలనీ , ఎన్టీఆర్ నగర్ రాజుపాళెం జంక్షన్ ల వద్ద కూడా ఫ్లైఓవర్ / అండర్ పాస్ ల నిర్మాణం కోసం స్థానిక శానసభ్యుడిగా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జాతీయ రహదారుల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నందుకు ఎన్ హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏం.కె. చౌదరి కి నెల్లూరు రూరల్ నియోజకవర్గ, నెల్లూరు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.నా చిరకాల కోరిక నెరవేరిందని అన్నా రు.

# ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛత హి సేవ

### పచ్చదనం కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యత: డాక్టర్ పద్మావతి






కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 29: పచ్చదనం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి పేర్కొన్నారు. శనివారం కావలి ఏరియా వైద్యశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కావలి షార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, నెల్లూరు నెహ్రూ యువ కేంద్రం, వారి అనుబంధ సంస్థలైన వి సేవ ఫౌండేషన్, మహిళా ప్రియదర్శిని సంస్థ, రహీం చారిటబుల్ ట్రస్ట్, గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అలాగే కోఆర్డినేటర్ ఏ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కావలి ఏరియా హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమాన్ని ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతున్నాయి అన్నారు. మెరుగైన పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రత నిర్వహణ తోనే స్వచ్ఛ గ్రామాలు గా రూపు దిద్దుకుంటాయని మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నారు. ఈ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కావలి ఏరియా హాస్పిటల్ లో మొక్కలు నాటడం అనే కార్యక్రమం చేయడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ పద్మావతి, డాక్టర్ ప్రసాద్, కావలి హాస్పిటల్ డైరెక్టర్స్ పోబ్బా సాయి విఠల్, ఆత్మకూరు నాగలక్ష్మి, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి, వి సేవ ఫౌండేషన్ చైర్మన్ వినయ్ కుమార్, రహీం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ అలీమ్, సార్ట్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ రూత్ బినామీ, పాల్గొనడం జరిగింది.


# తిరుమల లడ్డూ అంశంపై ప్రక్షాళన చేసే కార్యక్రమంలో వైసిపి నేతల పూజలు





కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 29: తిరుమల పవిత్రతను, లడ్డూ ప్రసాదం విశిష్టతను చంద్రబాబు నాయుడు అపవిత్రం చేసినందుకు ఆ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కావలిలో వైసిపి నేతలు కలుగోలు శాంభవి ఆలయంలో పాపాన్ని ప్రక్షాళన చేసే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కలుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి పట్టణ మరియు రూరల్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ డిఇఇ బాధ్యతలు స్వీకరణ




నాయుడుపేట, సెప్టెంబర్ 28, మనంన్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా కె.వి వరప్రసాద్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో కోట నుంచి నాయుడుపేటకు బదిలీ అయినట్లు తెలిపారు. నాయుడుపేట డివిజన్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ పరమైన సమస్యలను పరిష్కరించే దిశగా చేస్తామన్నారు. సిబ్బంది సమన్వయంతో వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈలు వెంకటస్వామి, హరికృష్ణ, అనిల్, సురేష్ లతోపాటు జూనియర్ లైన్మెన్ లు కంట్లాం రామ్ లక్ష్మణులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## దేవర సినిమా విడుదల సందర్భంగా సంబరాలు



నాయుడుపేట, సెప్టెంబర్ 28, మనంన్యూస్: జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా విడుదల సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేటలో శనివారం అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కంట్లం రామ్ లక్ష్మణులు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా మంచి విషయం సాధించిందని అన్నారు. ప్రేక్షకుల మనసులను ఆకట్టుకునే విధంగా జూనియర్ ఎన్టీఆర్ నటన, కథ ఉందని వారు తెలిపారు. విజయదశమిని పురస్కరించుకొని ప్రేక్షకులకు జూనియర్ ఎన్టీఆర్ మంచి సినిమాను అందించారని వారన్నారు. సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ నటన అద్భుతంగా ఉందని ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకునే విధంగా నటించారని తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు తరుణ్ చౌదరి, గిరీష్, ఫిరోజ్, నాగరాజు, వంశి, సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మనస్సు చాటుకున్న చెన్నపల్లిపాళెం హైస్కూలు చిన్నారులు



నెల్లూరు,మనం న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం తాము దాచుకున్న రూ.54,161 నగదును డీడీ రూపంలో తోటపల్లి గూడూరు మండలం చెన్నపల్లిపాళెం జెడ్పీ హైస్కూలు విద్యార్థులుసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధికి డిడి పంపనున్నారు .విద్యార్థుల ఔదార్యాన్ని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభినందించారు.వరద బాధితులను ఆదుకునే విషయంలో అందరూ ఈ చిన్నారులను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వీరబోయిన గంగాధర్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు ఆర్.సాయి ప్రసాద్, ఉపాధ్యాయులు సీ.హెచ్.వి ఫణి కుమార్, వి. నళిని, ఎస్.విజయలక్ష్మి, విద్యార్థులు

# శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు



నెల్లూరు,మనం న్యూస్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై తప్పుడు ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించాలంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి శనివారం వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి,నెల్లూరు పార్లమెంట్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, వైసీపీ రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి కుమారుడు రాణా ప్రమోద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు మాగుంట లేఔట్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, వైసిపి నెల్లూరు పార్లమెంటు ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, వైసిపి నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తనయుడు రాణా ప్రమోద్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై కల్తీ జరిగిందంటూ తప్పుడు ఆరోపణలు చేసిన చంద్రబాబునాయుడు కి మంచి బుద్ధి ప్రసాదించాలంట స్వామివారికి పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్,విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



## కార్పోరేషన్ లో బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈగా రహమత్ జాని డి.ఈ.ఈ.లు గా బి.వి. రఘురాం, రామ్మోహన్ రావు, టౌన్ ప్లానింగ్ సర్వేయర్ గా కామేశ్వరరావు లు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు కమిషనర్ సూర్యతేజ ను శనివారం క్యాంపు కార్యాలయంలో కలుసుకుని జాయినింగ్ రిపోర్ట్ ను కమీషనర్ కు అందచేసారు. ఈసందర్భంగా వారికి పలు వురు అధికారులు అభినందనలు తెలియజేశారు.

## గృహ లబ్దిదారులకు అవగాహన కల్పించండి

### కమిషనర్ సూర్యతేజ




నెల్లూరు, వుదయం, (కార్పోరేషన్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నిర్మించిన గృహాలను లబ్దిదారులకు అందించేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేసి, లబ్దిదారులు గృహాలను స్వంతం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం లే అవుట్ లో లబ్దిదారులతో అవగాహనా సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా విభాగం ద్వారా రుణాలను సులభతరంగా అందుకునేలా లబ్దిదారులకు అవగాహన కల్పించామని తెలిపారు. లబ్దిదారులు తమ గృహాలను నిర్మించుకోవడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించామని తెలిపారు. గృహ నిర్మాణాలు పూర్తయ్యేందుకు అవసరమైన అన్ని సహకారాలను అందించనున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ మధుసూదన్ రావు, ఇంచార్జి డి.ఈ.ఈ మనోజ్ కుమార్, మెప్మా సి.ఎమ్.ఎమ్ పెంచలయ్య, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఈ వీ ఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్: ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ షఫీ మాలిక్ , డీటీ అశోక్ వర్ధన్, టిడిపి, బిజెపి, వైయస్సార్ కాంగ్రెస్, బిఎస్పీ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, రాజేష్, మురళీధర్ రెడ్డి, శ్రీరామ్, పుష్పాంజలి తదితరులు ఉన్నారు.

## జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

### కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద ఉద్యాన వన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకోవలసిన చర్యల పై మైక్రో ఇరిగేషన్ అధికారులు మరియు మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరానికి10వేల500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సౌకర్యం సౌకర్యం కల్పించ డానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది అన్నారు. అయితే ఇప్పటి వరకు8వేల161 హెక్టార్లల భూములను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అధికారులు 1523 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అందించడానికి ప్రాథమిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో 147 మంది రైతులకు సంబంధించి 240 హెక్టార్లలో ఉద్యాన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం అందించ డానికి నాన్ సబ్సిడీ నగదును జమ చేయడం జరిగింది అన్నారు. మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు. మైక్రో ఇరిగేషన్ కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తరిస్తుందని ఆయన చెప్పారు. సమయం తక్కువ ఉన్నందున మైక్రో ఇరిగేషన్ లక్ష్యాలను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మైక్రో మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షుడు కాకాణిని కలిసిన మాజీ ఎంపీ ఆదాల

నెల్లూరు, మనం న్యూస్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిగారిని శనివారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు కలసి అభినందించారు. ఈ మేరకు ఆయన నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ సమీపంలోని మాజీ మంత్రి కాకాని నివాసంకు చేరుకొని అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇరువురి అగ్రనాయకులు, జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళ్లపూడి శ్రీకాంత్ రెడ్డి, షేక్ హంషీద్ అలీ, సయ్యద్ అలీం, షేక్ అల్లాబక్షు, ఇక్బాల్ బాయ్, యం శ్రీధర్ బాబు, జాకీర్, కొండేటి నరసింహారావు, ముత్తంగి రామయ్య, కల్లూరు లక్ష్మీరెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, ఆదిత్య, షాజీద్, తదితరులు ఉన్నారు.